తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, ఫిబ్రవరి 16, 2025 | సంపుటి-1 సంచిక-66 పేజీలు - 09
The Largest Readers Local Digital



# కొమురయ్య గెలుపుపై మల్లగుల్లాలు!

- వ్యాపారవేత్త ముద్రతో అయోమయం
- టీచర్ల సమస్యలపై గళమెత్తని వ్యక్తికి మద్దతు ఎలా ఇస్తాం ?
- ఉపాధ్యాయ వర్గాల్లో భిన్నస్వరాలు
- టీచర్ ఎమ్మెల్సీకి రాజకీయ రంగుపై చర్చ
- అయోమయంలో బీజేపీ కార్యకర్తలు
- కొమురయ్య అభ్యర్థిత్వంపై పార్టీలోనూ అభిప్రాయ బేధాలు ?

వివరాలు 3లో

శాసనమండలి ఎన్నికలు ఈసారి చాలా ప్రత్యేకతను సంతరించుకున్నాయి..ఎన్నడూ లేనివిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థి కాకుండా ఏకంగా పార్టీ అభ్యర్థిగా బరిలో దింపడం పట్ల రాజకీయ రంగు పులుముకుందనే చర్చ బహిరంగంగానే వినిపిస్తోంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మల్క కొమురయ్యకు ఇదే విషయంలో ఉపాధ్యాయుల నుండి వ్యతిరేకత వస్తోంది. ప్రస్తుతం ఉపాధ్యాయులంతా ఇదే విషయంలో బహిరంగంగానే చర్చ లేవనెత్తుతుండడంతో బీజేపీ నేతలు సందిగ్ధంలో పడుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా కొమురయ్యను నిలబెట్టడం వెనుక రాజకీయ స్వార్థం నెలకొందని, కార్పోరేట్ వ్యవస్థకు కొమ్ముకాసే వ్యాపారులను ఏకంగా పార్టీ అభ్యర్థిగా నిలబెట్టడం ఎవరికి లాభం అనే అంశంపై చర్చ జరుగుతోంది. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, విద్యా వ్యవస్థను బలోపేతం చేసే వ్యక్తిని ఎన్నుకుంటేనే సరియైన న్యాయం జరుగుతుందనే ఆలోచన ఉపాధ్యాయుల్లో నెలకొంది..

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)






# అన్నదాత ఫర్టిలైజర్ షాపు ఆగడాలు

- ఇష్టానుసారంగా నకిలీ మందుల విక్రయం
- పనిచేయని క్రిమి సంహారక మందులు
- లబోదిబోమంటున్న రైతులు.. పట్టించుకోని అధికారులు
- ఫర్టిలైజర్ షాపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

5

దేశానికి అన్నం పెట్టే రైతు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. ఇప్పటికే రైతు పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అప్పులు చేసి క్రిమిసంహారక మందులు తెచ్చి పొలానికి పిచికారి చేస్తే ఉన్న పొలం కాస్త మరీ ఎర్రబడడంతో మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా రైతు బతుకులు తయారయ్యాయి. అన్నదాత ఫర్టిలైజర్ పై నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేక రైతులకు నకిలీ బిల్లులు ఇవ్వడంతో అక్కడ ప్రభుత్వం ఇక్కడ రైతులు నష్టపోతున్నారు.

- నారాయణఖేడ్, (సిరిన్యూస్)



## కొత్త డైట్ మెనూ పాటించాలి

- నాణ్యమైన భోజనం అందించాలి
- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- సామాగ్రి దొరకడం లేదని సాకులు చెప్పొద్దు
- గజ్వేల్ కలెక్టర్ మను చౌదరి
- గురుకులాల్లో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన
- విద్యార్థులు, వంట సిబ్బందితో సంభాషణ

వివరాలు 2లో

## గుణాత్మకమైన విద్యను అందించాలి



- పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలి
- ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలి
- నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

3



2

## సర్వేలో పాల్గొనని వారికి మరొక అవకాశం

- ఈ నెల 28 వరకు వివరాలు నమోదు చేసుకోవాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

## మెడికల్ షాపులలో నిలువు దోపిడీ

ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయం

- నిబంధనలు పాటించని మెడికల్ షాపుల నిర్వాహకులు
- డాక్టర్ రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇష్టానుసారంగా మందుల అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు

5





## మంజీరా నది తీరాన వ్యక్తి అనుమానాస్పద మృతి

**చిలిపిచేడ్ ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలో గల మంజీరా నది తీరాన పొలం గట్టుపై గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు గుర్తించిన స్థానికులు పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మృతుడి పై ఉన్న ఆనవాళ్ళతో దర్యాప్తు చేయగా మృతుడు గుడిమల్కాపూర్ కి చెందిన జగన్నాథరావు (60) గా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై నరసింహులు తెలియజేశారు. ఎస్సై నరసింహులు తెలిపిన వివరాలు ప్రకారం... మృతుడి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడి భార్య వరలక్ష్మి గత మూడు నెలల క్రిందట మరణించిందని తన భార్య అస్తికలను మంజీరా నదిలోనే కలపడం జరిగిందని తన మరణంతో మనస్థాపం చెందిన జగన్నాథరావు ఫిబ్రవరి 12వ తేదీ నాడు ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగిందని గత రెండు రోజులుగా వారి బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించకపోవడంతో వారి స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారని అన్నారు కానీ మృతుడు పొలం గట్టు పైన ఏదో విషపూరితమైన మందు త్రాగి మరణించినట్లు అనుమానం వ్యక్తం చేశారని ఆ కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సంత్ సేవాలాల్ జయంతి

**కొల్చారం ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల కు చెందిన తండాలో గ్రామపంచాయతీ తండాలు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ . మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ టిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ హయాంలోని సేవాలాల్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారని ప్రతి తాండాను గ్రామపంచాయతీలు చేసిన ఘనత బీఆర్ఎస్ దేనిని అన్నారు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించడం ఆనందకరమని ప్రభుత్వం తరపున తాము ఎప్పుడు గిరిజనుల తో పార్టీ మేము ఉంటామని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా అన్నారు మండల వ్యాప్తంగా డీజే సౌండ్ పెడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ క్షీరాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హరిచంద్ నాయక్ జగ్గన్న నాయక్ శ్రీనివాస్ నాయక్ శంకర్ నాయక్ మారుతి వినోద్ పాండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త డైట్ మెనూ పాటించాలి

- నాణ్యమైన భోజనం అందించాలి
- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- సామాగ్రి దొరకడం లేదని సాకులు చెప్పొద్దు
- గజ్వేల్ కలెక్టర్ మను చౌదరి
- గురుకులాల్లో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన
- విద్యార్థులు, వంట సిబ్బందితో సంభాషణ




**గజ్వేల్ ఫిబ్రవరి 15(సిరి న్యూస్):** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. శనివారం రోజు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూర్ మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తోపాటు జూనియర్ కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురుకుల పాఠశాలలో 484 మంది బాలికలు విద్యనభ్యసిస్తుండగా గురుకుల పాఠశాలకు కావలసిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఇడ్లీ పాత్రలు, కొన్ని బగోన్లు అవసరం ఉన్నాయని, డార్మెటరీలో విండోస్ డోర్స్ రిపేర్ కు ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గురుకులాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించి వంట సిబ్బందితో కాసేపు ముచ్చటించారు. కొత్త డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, సామాగ్రి దొరకడం లేదని సాకులు చెబితే కఠిన చర్యలు తీసుకుంటానని వంట సిబ్బందిని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులను ఉపయోగించరాదని వంట సిబ్బందికి సూచించారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ బైపిసి విద్యార్థులతో ముచ్చటించి ప్రతి సబ్జెక్టు పైన గ్రిప్ ఉండాలని, కష్టంతో కాకుండా ఇష్టపడి చదవి తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పలు సూచనలు చేశారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతూ ఉంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్ ఉన్నందున బాగా ప్రిపేర్, రివెషన్ చేయాలని, సమయం వృధా చేయవద్దని కలెక్టర్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

# సర్వేలో పాల్గొనని వారికి మరొక అవకాశం

- ఈ నెల 28 వరకు వివరాలు నమోదు చేసుకోవాలి
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్):** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వాలకు మరొక అవకాశం కలిపిస్తూ ఈ నెల 16 నుండి 28వ తేది వరకు సర్వే వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం నాడు కలెక్టరేట్లోని ఎంపిడీఓలు, మున్సిపల్ కమీషనర్లతో గూగుల్ మీట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పాలు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని , ఇందుకు గాను టోల్ ఫ్రీ, నెంబర్ 04021111111 కు ఫోన్ చేయవచ్చని లేదా ఎంపీడీఓ, మున్సిపల్ ఆఫీసు లో ఉన్న ప్రజాపలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారంనుండి ఇనెల 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయి.. ఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వే లో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పుస్తె, మెట్టెలు అందజేత



**శివంపేట్ ఫిబ్రవరి 15( సిరి న్యూస్ )** శివంపేట్ మండల పాంబండ గ్రామంలో పేదగొల్ల శివులు బాగ్యమ్మ కూతురు మహేశ్వరి వివాహానికి సంఘ సేవకులు, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పుస్తె, మెట్టెలు అందజేశారు.అదేవిధంగా మల్లుపల్లి తండాకు చెందిన కేతావత్ దేవి చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లిన విషయం తెలుసుకొని పబ్బా మహేశ్ ఆమెకు చికిత్సకోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాంబండ మాజీ సర్పంచ్ అనిత రాజశేఖర్ గౌడ్,మాజీ ఉప్పసర్పంచ్ కమ్మరి వెంకటేష్, డీలర్ శేఖర్,మాజీ ఉప్పసర్పంచ్ భూమయ్య,తూప్రాన్ రాజు,మల్లుపల్లి తాజా మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవనూరి స్వామి, ప్రశాంత్ మహేష్ శంకర్ సిద్ధిరాములు హరిచంద్ హాట్య, లక్ష్మణ్గొల్ల ఆంజనేయులు,వడ్ల భాస్కర్, కలకంటి యాదగిరి,దొడ్లే రాము,ఎర్ర శ్రీను,చింతకాడి బిక్షం,తదితరులు పాల్గొన్నారు.*



# కొమురయ్య గెలుపుపై మల్లగుల్లాలు!

- వ్యాపారవేత్త ముద్రతో అయోమయం
- టీచర్ల సమస్యలపై గళమెత్తని వ్యక్తికి మద్దతు ఎలా ఇస్తాం ?
- ఉపాధ్యాయ వర్గాల్లో భిన్నస్వరాలు
- టీచర్ ఎమ్మెల్సీకి రాజకీయ రంగుపై చర్చ
- అయోమయంలో బీజేపీ కార్యకర్తలు
- కొమురయ్య అభ్యర్థిత్వంపై పార్టీలోనూ అభిప్రాయ బేధాలు ?

**(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్)** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయవర్గాల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. తమకు న్యాయం చేసే వ్యక్తికే ఈసారి పట్టం కట్టాలని ఏకతాటిపై నిర్ణయం తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ దశలో బీజేపీ పార్టీ అభ్యర్థిగా మల్క కొమురయ్యకు ఉపాధ్యాయుల నిర్ణయంతో మింగుడు పడని అంశంగా మారింది. దీంతో బీజేపీ నేతలు అయోమయానికి గురవుతున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లన్నీ ఉపాధ్యాయులవే ఉండడంతో ఎలాగైనా వారి ఓట్లను గెలుచుకోవడానికి అభ్యర్థి కొమురయ్యతో పాటు బీజేపీ నాయకులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. అయితే తమ ఓట్లతో శాసనమండలికి ఎంపిక కావాల్సిన అభ్యర్థి ఓ పార్టీకి చెందిన వ్యక్తి కావడం ఏమిటనే దానిపైనే చర్చ బీజేపీకి మింగుడుపడని విషయం. ఇందుకు మల్క కొమురయ్య రాజకీయ ప్రస్థానమే ప్రధాన కారణమని తెలుస్తోంది. కార్పోరేట్ వ్యవస్థలో ఉంటూ...విద్యను వ్యాపారంగా మలుచుకున్న వ్యాపారవేత్త ప్రభుత్వ పాఠశాల విద్యను ఎలా బలోపేతం చేస్తారనే ప్రశ్న ఉపాధ్యాయవర్గాల నుండి ఉత్పన్నమవుతోంది. ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన, వాటి పరిష్కారం కోసం కావాల్సిన అనుభవం, ప్రభుత్వం నుండి వారికి అందాల్సిన ప్రయోజనాలను సాధించేందుకు అవసరమైన నాయకత్వం కలిగిన వ్యక్తయితే మేలు అని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. మల్క కొమురయ్యకు ఇలాంటి అంశాలపై ఎలాంటి అవగాహన లేదని, కేవలం పార్టీ అభ్యర్థిగా మాత్రమే బరిలో ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేగాకుండా ఇప్పటి వరకు తెలంగాణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి నిలబెట్టిన దాఖలాలు లేవని.. గతంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు మద్దతు తెలిపాయి. కానీ, ఈసారి తెలంగాణలో జరుగుతున్న రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు బిజెపి అభ్యర్థులను నిలబెట్టి ఉపాధ్యాయ వృత్తిని రాజకీయ ప్రేరేపితం చేస్తుందని ఉపాధ్యాయులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా చేసిన చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్ లాంటి వారు వారు వృత్తిధర్మానికి ఎంత సమయం కేటాయించేవారో.. ప్రజా సమస్యల కోసం, విద్యారంగ సమస్యల కోసం అంతే సమయాన్ని కేటాయించే వారని, వాటి పరిష్కారం కోసం పోరాటాలలో పాల్గొన్నారని, మీడియాలలో చర్చల్లో పాల్గొని తమ అభిప్రాయాలు వెలిబుచ్చేవారని గుర్తు చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ఏనాడు ప్రజా సమస్యల గురించి పోరాటాలు చేసింది లేదని, ఎంత సేపటికీ వ్యాపార దృక్పథంతోనే ఆలోచించేవారని ఉపాధ్యాయులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల, నెలరోజు జీతం వస్తే ఇల్లుగడవని మధ్యతరగతి ప్రజానీకానికి చెందిన పిల్లలు చదువుకునే పాఠశాలల అభివృద్ధిని ఎల్‌కేజీకి లక్షల్లో ఫీజులు వసూలు చేసే కార్పోరేట్ సంస్థలకు వత్తాసు పలికే వ్యక్తులు తమ గురించి ఆలోచిస్తారా అని కొందరు ఉపాధ్యాయులు బహిరంగంగానే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రచారానికి వెళ్తున్న బీజేపీ నాయకులకు ఈ ప్రశ్న మింగుడు పడడం లేదని తెలుస్తోంది. మరో విషయం ఏమిటంటే కొమురయ్యకు ఎమ్మెల్సీ టికెట్టు కేటాయించడం పట్ల పార్టీ నేతల్లో కొందరికి ససేమిరా ఇష్టం లేదనే ప్రచారం కూడా ఉంది. బీజేపీకి ఉపాధ్యాయుల నుండి ఎదురవుతున్న ప్రశ్నల సుడిగుండంలో నుండి ఎలా బయటపడతారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. బీజేపీ అభ్యర్థిగా కొమురయ్య ఉపాధ్యాయుల ఓట్లను ఎలా పొందగలుగుతారో వేచి చూడాల్సిందే.

# గుణాత్మకమైన విద్యను అందించాలి

- పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలి
- బడుల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి
- ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలి
- నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్ ) గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ,అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. ఐసీసీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు,నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్ , పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హోలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు . జిల్లా లో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్‌ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ ,వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు . పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యత గా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం , క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలు గా చేర్చడం జరిగిందన్నారు . సర్వశిక్షాభియాన్,పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ ,పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్ లో నమోదు చేయాలని తెలిపారు . ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో,డి ఇ ఓ వెంకటేశ్వర్లు , ఈ ఈ పి ఆర్ జగదీశ్ , జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి దామోదరకు వినతి పత్రం

**మెదక్ రూరల్ , ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** మాస్టి45 కుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుద్దుల స్వామి హైదరాబాదులో మంత్రి దామోదర రాజన ర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్సీడి.గ్రూపులో ఉన్న మాస్టీ కులాన్ని..ఏ..లో చేర్చినందుకు వారికి వారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చేయడం జరిగినది. ఆర్థికంగా విద్యాపరంగా మాష్టి కులాన్ని ఆదుకోవాలన్నారు. కులానికి క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. భూమి లేని వారికి. పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలన్నారు. మాష్టి కులానికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. వహైదరాబాదులో మాష్టి కులానికి ఒక ఎకరం భూమి ఇచ్చి ఒక కమిటీ హాల్ కట్టించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాష్టి రాష్ట్ర అధ్యక్షులు దంతనపల్లి చిన్న స్వామి . దర్శనం వెంకటయ్య . బత్తిని నాగరాజు .బుద్ధుల స్వామి.జంపన్న బత్తిని యాదగిరి అనిల్ . సురేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## సేవాలాల్ జయంతి వేడుకలు



**పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్):** బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం పెద్ద శంకరంపేట లో బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ నిర్వహించడం తో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, మండల బంజారా సంఘం బాధ్యులు రమేష్, విట్టల్, గోపాల్, బాల్య, పులియా నాయక్, ఆయా గిరిజన తండాల బంజారా సంఘం బాధ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించాలి

- వృక్షార్చన పేరుతో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలి
- బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్) :** ఈనెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం రోజున వృక్షార్చన పేరుతో మూడు మొక్కలు నాటలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. హరితహారం పేరుతో తెలంగాణను ఆకుపచ్చగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది.మొదటగా సిద్దిపే ట ఎమ్మెల్యేగా కేసీఆర్, మొక్కలు నాటి తెలంగాణకు హరిత హారం కార్యక్రమం చేపట్టి రాష్ట్రం అంతటా పచ్చదనం.వృక్షాలతో మానవ మనుగడ ఉందని, వాటిని పెంచుకుంటూ పరిరక్షించాలి. చెట్ల ప్రాముఖ్యతను పాఠ్యపుస్తకాల్లో చదువు కున్నామని గుర్తు చేశారు... ఇప్పుడున్న పరిస్థితిలో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది... మొక్కలను పెంచ డంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుం ది. బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో స్థిరమైన పాలనను అందిం చడంలో సఫలం అయ్యారు. ఒక శాతం ఓట్లతో బీఆర్ఎస్ అధికారం పోయిన ఒక సంవత్సరా కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది. మళ్ళీ కెసిఆర్ పాలన కావాలని ప్రజలు కోరుతున్నారు.స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చిన మేము సిద్ధంగా ఉన్నాం. .. భయపడే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదు ఎప్పుడు వచ్చిన మేము సిద్ధం.కార్యక్రమంలో నక్క నాగరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, కార్యదర్శి నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విష్ణు, నాయకులు విఠల్, జలందర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోరికలు తీర్చే మేడాలమ్మ తల్లి





- జన సంచారం లేని దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువుదీరిన అమ్మవారు
- ఆలయానికి పెరిగిన భక్తుల తాకిడి
- నేడు ఆలయ 20వ వార్షికోత్సవం..

**గుమ్మడిదల, సిరి న్యూస్ :** ఆదివారం వచ్చిందంటే ఇక్కడ సందడే సందడి... దట్టమైన అటవీ ప్రాంతం.. కోయిల రాగాల నెమలి పించం నృత్యాలు... అందరికీ అల్లాదమనిపించే విధంగా చుట్టుపక్కల జన సంచారం




లేని అటవీ ప్రాంతంలో మేడాలమ్మ తల్లి కొలువుదీరింది దీంతో ఇక్కడే అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి అటవీ ప్రాంతంలో భక్తుల కోరిన కోరికలు తీర్చే తల్లి మేడాలమ్మ ఆలయానికి రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది ప్రతి దినం, ఆదివారం వచ్చిందంటే చాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా రాష్ట్ర రాజధాని నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు ఆలయం చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో పచ్చని చెట్ల మధ్య ఉన్నంతసేపు మనసులోని బాధలు మరిచిపోయి ఆనందంగా ఆనంద డోలికల్లో విహారిల్లు పోతుంటాము

### దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయం..

శ్రీ మేడాలమ్మ ఆలయం రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది గతంలో ఇక్కడ చిన్న పుట్ట వలె ఉన్న అమ్మ వారిని మేడాలమ్మ తల్లిగా కొలిచే వారిని కోరిన కోరికలను తీర్చే తల్లిగా ఇక్కడి గ్రామస్తులు గర్భగుడిని కట్టించారు దీంతో నల్లవల్లి గ్రామానికి చెందిన వ్యాపార వేత సంజీవరెడ్డి ముందుకు వచ్చి ఆలయ నిర్మాణం చేపట్టారు అప్పటినుండి భక్తుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది ఆలయానికి వచ్చిన భక్తులకు వంటలు వండుకోవడానికి దాతలు ముందుకు వచ్చి రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు. మంచినీటి సమస్య లేకుండా బోరు వేయించారు. నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రహదా రి ప్రక్కన ఆలయ స్వాగత తోరణాన్ని నిర్మించారు

### ఆలయానికి ఎలా రావాలంటే..



శ్రీ మేడాలమ్మ తల్లి ఆలయం నల్లవల్లి బస్టాండ్ సమీపంలో ఉంటుంది. నర్సాపూర్ నుండి వచ్చే వారు నల్లవల్లి బస్టాండ్ కిలోమీటర్ దూరంలోనే ఆలయ స్వాగత తోరణం రోడ్డు పక్కన ఉంటుంది అదే విధంగా రాష్ట్ర రాజధాని నుండి వచ్చేవారు గుమ్మడిదల గ్రామం దాటిన తర్వాత నల్లవల్లి బస్టాండ్ వస్తుంది దాని కిలోమీటర్ దూరం వెళ్లిన వెంటనే ప్రధాన రహదారికి కుడివైపున కమాన్ వస్తుంది

### ఈనెల 16న అమ్మవారి వార్షికోత్సవం..

ఈనెల 16న (ఆదివారం) మేడాలమ్మ తల్లి 20 వ వార్షికోత్సవంను నిర్వహిస్తున్నారు. ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపా పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

### భక్తులు సహకరిస్తే మరింత అభివృద్ధి: ఆలయ వ్యవస్థాపకుడు సంజీవరెడ్డి..

మేడాలమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి భక్తులు సహకరిస్తే అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆలయ వ్యవస్థాపకులు సంజీవరెడ్డి తెలిపారు ఆలయం వరకు రోడ్డు సక్రమంగా లేకపోవడం వల్ల భక్తుల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు దాతలు ముందుకు వస్తే మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు

# అన్నదాత ఫర్టిలైజర్ షాపు ఆగడాలు

- ఇష్టానుసారంగా నకిలీ మందుల విక్రయం
- పనిచేయని క్రిమి సంహారక మందులు
- లబోదిబోమంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు
- ఫర్టిలైజర్ షాపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 15 (సిరిన్యూస్) :** దేశానికి అన్నం పెట్టే రైతు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా రైతు బతుకులు తయారయ్యాయి. ఇప్పటికే రైతు పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అప్పులు చేసి క్రిమిసంహారక మందులు తెచ్చి పొలానికి పిచికారి చేస్తే ఉన్న పొలం కాస్త మరీ ఎర్రబడడంతో మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా రైతు బతుకులు తయారయ్యాయి. అన్నదాత ఫర్టిలైజర్ పై నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేక రైతులకు నకిలీ బిల్లులు ఇవ్వడంతో అక్కడ ప్రభుత్వం ఇక్కడ రైతులు నష్టపోతున్నారు. రైతులకు ఎప్పుడు ఎలాంటి మందులు వాడాలో అధికారులు అవగాహన కల్పించకపోవడంతో రైతే తన సొంత తెలివితో ఫర్టిలైజర్ షాపుకు వెళ్లి మందులు తీసుకోవడంతో వాళ్లు ఇచ్చిందే మందు రైతు కొట్టిందే పిచ్చికారి అన్న చందంగా రైతు బతుకులు తయారయ్యాయి. నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామానికి చెందిన రైతు ధమ్మాయి లింగం, తన పొలం ఎర్రబడుతోందని నారాయణఖేడ్ లో ఉన్న అన్నదాత, ఫర్టిలైజర్ షాపుకు వెళ్లి మందులు తెచ్చి తన పొలానికి కొట్టడంతో ఉన్న పొలం కాస్త మరి ఎర్ర బడిందన్నారు. దీంతో లబోదిబోమని అన్నదాత ఫర్టిలైజర్ యజమానికి ఫోన్ చేస్తే నేను వచ్చి నీ పొలాన్ని చూస్తానని దానికి వేరే మందులు ఇస్తానని సాకు చెప్తూ దాట వేస్తున్నాడని రైతు వాపోయాడు. ఇప్పటికే పొలం ఇంకా కుశించక పోతుందనీ దీంతో రైతు ఏం చేయా లో పాలు పోక నెత్తిన చేతులు పెట్టుక కూర్చు న్నాడు ఈ అన్నదాత ఫర్టిలైజర్ యజ మాని నకిలీ మందులతో రైతులను నట్టేట ముంచుతున్నరని రైతు వాపోయాడు ఈ ఫర్టిలైజర్ పై నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతోందని ఫర్టిలైజర్ షాపులను అప్పుడప్పుడు తనిఖీ చేసీ అందులో ఉన్న స్టాక్ ని చెక్ చేయకపోవడం వల్లే నకిలీవా మంచివా అని చూడకపోవడం వల్లే ఇలా జరుగుతోందని రైతులు బాబోతున్నారు. ఫర్టిలైజర్ షాపుల యజమానులు వాళ్ళ దగ్గర ఉన్న మందుల స్టాకు లిస్టు వాటి ధరల పట్టిక బోడుపైన రాశి రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. ఎలా పడితే అలా రైతులకు మందులను అంటగట్టి నట్టేట ముంచుతున్నారని రైతులు వాపోతున్నా రు. ఈ ఫర్టిలైజర్ యజమానిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నాడు.






# మెడికల్ షాపులలో నిలువు దోపిడీ

## ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయం

- నిబంధనలు పాటించిన మెడికల్ షాపుల నిర్వాహకులు
- డాక్టర్ రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇష్టానుసారంగా మందుల అమ్మకాలు
- పట్టించుకోని అధికారులు

**పాపన్నపేట ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** రోగుల అవసరాన్ని అవకాశంగా తీసుకుని మండలంలో మెడికల్ షాప్ల యజమానులు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ అందినకాడికి దోచేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న..మెడికల్ దుకాణంలో ఎమ్మార్పీ ధర కంటే అదనంగా డబ్బులు తీసుకుంటూ ప్రజల జేబులకు తూట్లు కొడుతున్నారు. బుధవారం సాయంత్రం మండలానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి సదరు మెడికల్ దుకాణానికి వెళ్లి మందులు తీసుకోగా అతని వద్ద ఎమ్మార్పీ కంటే అధిక డబ్బులు తీసుకోవడం వారి దోపిడీకి పరాకాష్టగా చెప్పవచ్చు. ఓ ప్రజాప్రతినిధి నుండే ఎమ్మార్పీ కంటే అదనపు డబ్బులు తీసుకున్నారంటే నిరక్షరాస్యులు, వృద్ధుల నుంచి ఇంకెంత తీసుకుంటారనేది చెప్పనక్కర్లేదు. ఇంతకు మండలం లో ఎన్ని మెడికల్ దుకాణాలకు అనుమతులు ఉన్నాయి? ఎన్ని దుకాణాలు తమ లైసెన్సులను రెన్యూవల్ చేసుకున్నారు? అనేది తనిఖీలు చేస్తే గానీ బయటపడదు. మెడికల్ దుకాణ నిర్వాహకులు డాక్టర్ రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇష్టానుసారంగా మందులు అమ్మడమే గాక అదనంగా ఎమ్మార్పీ ధరపై అధిక ధర వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఔషధ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ కొరవడడం మూలంగానే కొంతమంది




మెడికల్ వ్యాపారులు ఈ విధమైన దోపిడీకి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు చేస్తే ఇటువంటి దోపిడీలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఐతే నిబంధనలు పాటించని వారిపై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే. ఈ విషయమై మెదక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ను ఫోన్ లో వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాలేరు.



# రేవంత్‌రెడ్డికి బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

- మోడీని అగ్రవర్ణ కులస్తుడు అని ఆవాకులు చివాకులు పేలారు
- మీరు సీఎం స్థాయికి తగ్గట్టుగా మాట్లాడితే మంచిది
- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమల్లె ఆనంద్ గౌడ్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమల్లె ఆనంద్ గౌడ్ బిజెపి సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీని అగ్రవర్ణ కులస్తుడు అని ఆవాకులు చివాకులు పలుకుతూ కన్వర్టెడ్ బీసీగా వర్ణిస్తూ మాట్లాడిన రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడవలసిన విషయం కాదనీ దేశంలో బీసీలందరూ కలిసి మూడవసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేశారని బీసీల ఐక్యత వల్లనే దేశంలో వివిధ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి వచ్చిందని, బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని బీసీల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని బీసీ హాస్టల్ లో వసతులు లేక బీసీ విద్యార్థులు అవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో మీరు ఇచ్చిన రిజర్వేషన్లను హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బేషరతుగా ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలను హుందాగా వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ లందరూ సరియైన సమాధానం చెప్పారని కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్ జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్ జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ పట్టణ ఉపాధ్యక్షులుశివంగుల నాగరాజ్ ఓబిసి మోర్నా నాయకులు నాయకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** విద్యార్థులు కష్టపడి శ్రమించి చదివినట్లయితే సర్వం సాధ్యంతో పాటు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్వోడి సాంబయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా విద్యార్థులు జరుపుకున్నారు. తమ తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు గా ఉండి తమకు పాఠాలు చెప్పడం ఎంతో సంతోషాన్ని కలిగించాయి అని తోటి విద్యార్థిని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారిగా చేసిన కర్రె భవాని మాట్లాడుతూ నేడు సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక గౌరవం ఉందని వారు చెప్పిన పాఠలేకాక వారు చూపించిన మంచి మార్గంలో నడిచి వారు చెప్పే ప్రతి పాఠాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా చదువును ఇష్టపడి చదివినట్లయితే తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చు అన్నారు . ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో పాటు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా హనుమాద్రి పావని, మండల విద్యాశాఖ అధికారిగా కావేటి ప్రతిమ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కర్రె భవాని, ఆర్జేడిగా అంగడిపేట శివాని మరియు ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యారా షాహిద్ దర్గాలో ప్రత్యేక ఫాతిహా కార్యక్రమం



**గజ్వేల్, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకుని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు గజ్వేల్ గ్యారా షాహిద్ దర్గాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతిహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు గ్యారా షాహిద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ కార్, డైరెక్టర్లు నరసింహారెడ్డి, వహీద్, తంజీముల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, శివారెడ్డి, ఎండి.అజ్గర్, షాహిద్, జహంగీర్, కొడకండ్ల బాలు, నరేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, అంజి గౌడ్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**జిన్నారం, ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్ రూ.లక్ష ఇరవై వేల రూపాయల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశం గౌడ్ నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి రమేష్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**హత్నూర, ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో మాజీ ఎంపీపీ నర్సింలు, కార్మిక విభాగం మండల అధ్యక్షులు శంకర్, మాజీ యూత్ అధ్యక్షులు మధు, అంబటి అర్జున్, బడంపేట సురేందర్ రెడ్డి, మయిని వీరేందర్, శేఖర్ గౌడ్, కృష్ణ, నాని పాల్గొన్నారు.

### కులాంతర వివాహాలు

# కులరహిత సమాజస్థాపనకు బాటలు

- వాటికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి
- ప్రోత్సాహం 10 లక్షలకు పెంచాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహించాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్ ):** .బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు కులాంతర వివాహాలు కుల రహిత సమాజ స్థాపనకు బాటలు వేస్తాయని, కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ కు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు..కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) అధ్వర్యంలో సంగారెడ్డి సుందరయ్య భవన్ లో కులంతార వివాహితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగింది.. కులాంతర వివాహాల జంటలకు వారిని శాలువాతో సన్మానించి అభినందించ దం జరిగింది..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ భారత దేశంలోనే ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగమే కుల నిర్మూలనకు తన లక్ష్యంగా ప్రకటించు కుంటే దానిని అమలు జరిపే పాలకులు మాత్రం వాటి ప్రోత్సాహం పట్ల సవితి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నారని అన్నారు. కులంతార వివాహాల ప్రోత్సాహం కేవలం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మాత్రమే జీవో నెంబర్ 12 ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇస్తుందని బిసి, మైనార్టీ, ట్రైబుల్ డిపార్ట్మెంట్లు ప్రోత్సాహం ఇవ్వడంలేదని అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ఒక శాతం ప్రాధాన్యత నివ్వాలని ఇంటి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కులంతర వివాహాల్లో తారతమ్యాలు లేకుండా తాను పుట్టిన కులం కాకుండా వేరే ఏ కులంలో వివాహం చేసుకున్న జంటలకు అందరికీ 10 లక్షల రూపాయలు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం దళితులపై దాడుల్లో ఆరవ స్థానంలో ఉందని అట్రాసిటీ చట్టం చిత్తశుద్ధితో అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కృష్ణ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది కె. సుభాష్ సామాజిక ఉద్యమ కారుడు జి బస్వరాజు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ దాస్ కెజికెఎస్ జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు దత్తు నితిన్, కులాంతర వివాహిత జంటలు వెంకట్ సుమలత అనిల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజం నిర్మించాలి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు పంబాల్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ గౌరాధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అందరికీ మార్గదర్శ అని, జీవన విధానాన్ని, సమాజంలో మానవత్వాన్ని నేర్పిన వ్యక్తి అని, సేవాలాల్ మారాజు కూడా అందరికీ ఆదర్శ ప్రాయుడేనని, అన్ని వర్గాల వారు ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజన సమాజం నిర్మించాలని, అదే విధంగా అంబేద్కర్ అడుగుజాడలో, పూలే ఆశయ సాధనలో అంబేద్కర్ సంఘం యువకులు పనిచేయాల్సిందిగా తెలిపినారు.రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో మన సత్తా చూపే విధంగా ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థుల్లో బహుజన భావాలు ఉన్న వ్యక్తులనే ఎన్నుకునే విధంగా మనం వ్యక్తులను గుర్తించి విద్యావంతుల ఓటు ప్రభావితం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ పోతురాజు పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, జిల్లా కార్యదర్శులు జోగ్యాల్ల రాజు, అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ బి పురుషోత్తం ధనరాజ్, ఆకాష్, బి రమేష్, ప్రమోద్, మన్నె సాగర్, నందకిషోర్, గోపాల్, యోహాన్, ప్రవీణ్, వేణు, కాడి రాజు, మొగులయ్య, కుమార్, ఉదయ్, హనుమంతు, జెల్ల సురేష్, సదానందం లాల్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ తప్పనిసరి

- భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు




**సదాశివపేట, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్)** స్థానిక సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో శనివారం నాడు ఘనంగా ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు, రెండవ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు క్రమశిక్షణతో కూడిన చదువు ఉంటే సమాజంలో మంచి పేరు నైపుణ్యాలు ఉండవచ్చు అని పేర్కొన్నారు. ఈ రోజు నుంచి విద్యార్థిని విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. అలాగే గతంలో ఏ విధంగా అయితే రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మనోహర్, మల్లేశం, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనే లక్ష్యం



- మెదక్ నియోజకవర్గాన్ని ముందుంచుతా
- పెండింగ్లో ఉన్న విద్యార్థులకు స్కాలర్షిప్‌లు విడుదల
- మెదక్ జిల్లాలో 3 లక్షల 4 వేల మంది విద్యార్థులకు మోక్షం
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**మెదక్ రూరల్, ఫిబ్రవరి 15 సిరి న్యూస్:** అవినీతి రహిత పాలన దిశగా... మెదక్ నియోజక వర్గాన్ని ముందువరుసలో ఉంచుతానని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో దాదాపు 80 కళాశాల్లో 3 లక్షల 4 వేల మంది ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు 2022-2023 సంవత్సరం గాను విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్ విషయమై ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ లకు కక్కుర్తిపడి పేద విద్యార్థులు చదువుకునేందుకు భయాందోళనమైన పరిస్థితిని కల్పించిన విషయం ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మెదక్ జిల్లాలోని పూర్తి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదే విధంగా మొత్తం మెదక్ జిల్లాలో బిసి,ఎస్సి కోటా క్రింద 3 లక్షల 4 వేల మంది విద్యార్థులకు 1 కోటి 70 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ అయినట్లు ఆయన పేర్కొన్నారు.

# సంత్ సేవాలాల్ జీవితం మహోన్నతం

- బంజారాల స్వచ్ఛమైన జీవితానికి మార్గదర్శి
- జాతి ఉన్నతికి కృషి చేసిన ఆయన వారి ఆరాధ్య దైవం
- గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**గజ్వేల్, ఫిబ్రవరి 15(సిరి న్యూస్):** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని, మహోన్నతమైనదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో బంజారాలు నిర్వహిం చిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తుండగా, బంజారాల పాలిట దైవంగా నిలుస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పేరు తెచ్చుకున్నట్లు స్పష్టం చేశారు. జాతి ఉన్నతికి ఎనలేని కృషిచేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గుర్తుచేశారు. స్వచ్ఛమైన జీవితం గడిపి ఆదర్శంగా నిలవాలని బంజారాలకు బోధించిన ఆయన స్ఫూర్తితో నేటి తరం యువత అదే బాటలో నడుస్తున్నట్లు చెప్పారు. అయితే బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశవ్యాప్త పర్యటన చేపట్టి వారి పాలిట దేవుడు, ఆరాధ్య దైవంగా నిలిచిన మహోన్నతుడు శ్రీ సంత్ సేవాలాల్ అని కొనియాడారు. కొండ ప్రాంతాలు, గ్రామాలకు దూరంగా, అడవుల్లో సమైక్య జీవనం గడిపే బంజారాల ప్రేమ, అనురాగం వారి సొంతమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహా రెడ్డి, నేతలు జంగం రమేష్‌గౌడ్, చెప్యాల రాజ శేఖర్ రెడ్డి, అజ్గర్, ప్రమోద్, అంజి, డప్పు గణేష్, లష్కర్ సత్తయ్య, మహేందర్, తిరుపతి, మోతిలాల్, మహేందర్, వసంతరావు, జయేందర్, జయరాం, శత్రు, రాజు, నరేందర్, రమేష్, కత్తర్ సింగ్, శ్రీను, కూరాకుల రమేష్ పాల్గొన్నారు.

# కష్టించే మనస్తత్వం..మీనాక్షి నటరాజన్ సొంతం



- ఆమె నాయకత్వం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అదృష్టం
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 15(సిరి న్యూస్):** కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా రావడం పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాదయాత్ర చేసినట్లు గుర్తుచేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతుండగా, అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత తనతో పాటు పార్టీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అలాగే రాష్ట్రంలో చేపట్టిన కుల గణనతో ప్రతిపక్ష పార్టీలు వణికి పోతుండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని, అంతేకాకుండా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరగనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో జంగం రమేష్ గౌడ్, అజ్గర్, డప్పు గణేష్, సమీర్, నరేష్, శ్రవణ్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహాల ఊరేగింపు



**ఝరాసంగం, ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** మండల పరిధిలోని మాచునూర్ గ్రామ శివారులో గల రామలింగేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలను శనివారం వైభవంగా నిర్వహించారు. మొదట ఆలయంలో స్వామి వారికి అభిషేక పూజలను చేపట్టారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేశారు. ఆలయ ఆవరణలో వేదమంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు గణపతి, సుబ్రమణ్య స్వామి, నంది,నాగుల విగ్రహాల కు జాలభిషేకం నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురునాథ్ పాటిల్, మారుతి, అశోక్, అంజన్న, ఆనంద్ స్వామి, శేఖర్, బక్కన్న పాల్గొన్నారు.



# ఆటో,కారు ఎదురెదురుగా ఢీకొని నలుగురికి గాయాలు





**నారాయ ణ ఖేడ్, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** నారాయ ణ ఖేడ్ జంట గ్రామమైన మంగళ్పేట్ ఆర్టీసీ డిపో వద్ద హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు, నారాయణఖేడ్ వైపు వెళ్తున్న ఆటో అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొనడంతో కారు పల్టీ కొట్టగా కారులో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాకపోగా ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న నారాయణఖేడ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారిని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపైనే బోల్తా కొట్టిన కారు ఆటోలను పక్కకు తీసి ట్రాఫిక్ ను క్లియర్ చేసి కేసు నమోదు చేశారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**చౌటకూర్, ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు, అంగన్వాడి స్కూల్లో విద్యార్థులకు బ్యాగులను కోఆపరేటివ్ డైరెక్టర్ నాగమల్లేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవాలాల్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు



**రామయంపేట, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాలకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు. మండల పరిధిలోని దామరచెరువు గిరిజన తండాలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వచ్చిన హనుమంతరావుకు గిరిజన మహిళలు నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాత్ రావు. రమేష్ రెడ్డి. డేమే యాదగిరి. అల్లాడి వెంకటి. తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**కౌడిపల్లి, ఫిబ్రవరి 15( సిరి న్యూస్):** కౌడిపల్లి మండల కేంద్రంలో శనివారం మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఉపాధ్యయ ఎమ్మెల్సీ , పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ప్రచారం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవరగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీలు సులోచన, పద్మావతి ఎమ్మెల్సీ ఎలక్షన్ మండల ఇంచార్జి వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మండల అధ్యక్షులు రాకేష్, నర్సాపూర్ సీనియర్ నాయకుడు అంజాగౌడ్, మండల కార్యదర్శి కృష్ణ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్ పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఆహ్వానం



**శివంపేట్, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల గ్రామం సహకార ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవాలు శుక్రవారం రోజునుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. పసుపు కుంకుమతో ప్రత్యేక అర్చనలు పూజారులు నిర్వహించారు. ఆదివారంతో సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ముగుస్తున్న సందర్భంగా సమ్మక్క దేవాలయ పూజారి నర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ను కచ్చితంగా రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, జంగం వెంకటేశం, కాముని నాగేష్, వెంకటేష్ పాద్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**మెదక్ రూరల్, ఫిబ్రవరి15 సిరి న్యూస్:** మెదక్ మండల పరిధిలోని సంగాయిగూడ గ్రామపంచాయతీ తండాలో పెద్దమనుషులు రవి నాయక్, శుక్లా నాయక్, దుర్గా నాయక్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదాంబ మాత ,సేవలాల్ మహారాజ్,రామారావు మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. అనంతరం గ్రామం నుంచి జానకంపల్లి చిట్యాల , మంబోజి పల్లి వరకు తండా ప్రజలు అధిక సంఖ్యలో సేవాలాల్ భారీ కటౌట్ తో ర్యాలీ తో పాటుబంజారా పాటలతో మహిళలు యువకులు చిన్నారులు నృత్యాలు చేశారు. వీరు చేసే పాటలకు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తండపెద్దలు , మాజీ సర్పంచ్ తులసి రవి, దుర్గా నాయక్ , శుక్ల నాయక్. యువకులు నరేష్ పాల్గొ న్నారు.





**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, ఫిబ్రవరి 15(సిరి న్యూస్):** బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్,వెల్దుర్తి మాజీ ఎంపిటిసి వెన్నవరం మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలి అని, భారత సాంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్,దేశం పట్ల ధర్మం పట్ల ఆయన ఎన్నో సేవ లుచేసార ని, దేశ ంకోస ం, హిందు ధర్మంకోసం,ఆయన సేవలు కొనియాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారు అని అన్నారు.యువత సేవాలాల్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం శ్రీనివాస్ రెడ్డి, శకారం శ్రీనివాస్ గౌడ్ శ్రవణ్ కుమార్, మమ్మద్ హుస్సేన్, చిన్నింగి కిష్టయ్య,పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహరాజ్

## ఎమ్మెల్యే సునీత రెడ్డి



**కౌడిపల్లి, ఫిబ్రవరి 15(సిరి న్యూస్ ) :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటం తో ధర్మసాగర్ గేటు సేవాలాల్ జగదాంబ ఆలయం నుండి భారీగా ర్యాలీ నిర్వహించారు. కౌడిపల్లి మినీ గురుకులం పాఠశాల విద్యార్థినిలు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి డీజే పాటలకు నృత్యాలు చేశారు . చిన్నారుల నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. కౌడిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి , కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజుని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ ,మాజీ ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్, బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్, ఏడి దశరథ్ నాయక్ , మహేందర్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడ్ దన్ సింగ్ నాయక్, యూత్ ఆర్గనైజర్ అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోర్ర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ,నాయకులు దుర్గా రెడ్డి ,ఎల్లం ,ప్రవీణ్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ,నవీన్ కుమార్ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్: సునీతా లక్ష్మారెడ్డి





**నర్సాపూర్, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్):** బంజారాల సంఘ సంస్కర్తగా ఆధ్యాత్మిక గురువుగా,బంజారాలసంస్కృతిసంప్రదాయాలను పరిరక్షించిన ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని శనివారం నర్సాపూర్ లో బంజారాలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సునీతా లక్ష్మారెడ్డి, ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవా లాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారని ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశవ్యాప్తంగా ఉన్న బంజారాల కు రక్షణ కవచంగా ఉందన్నారు. బంజారాల కు స్ఫూర్తి ప్రదాత సేవా లాల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగౌడ్, నవీన్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్):** బంజారా న్యాయవాదుల ఆధ్వర్యంలో శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.సంగారెడ్డిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటానికి బోగు బండార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, విష్ణువర్ధన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ రామ చంద్రనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో...**

**సదాశివపేట:** సదాశివపేట మండలంలోని మద్దికుంట తండాలో శనివారం బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. సేవాలాల్ జయంతి సందర్భంగా సదాశివపేటలో వీధి వీధిన యువకులు సేవాలాల్ భక్తి పాటలతో నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, రమేష్, రాము, నరేష్, హరి, తరుణ్, వినోద్,శ్రీనివాస్,రవి,శంకర్,శ్రావణ్,అనిల్, ప్రవీణ్, పవన్, రవి, మద్దికుంట పెద్దతండ, మద్దికుంట చిన్న తండా, తంగడపల్లి తండా ప్రజలు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ బోధనలు అనుసరణీయం

- బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 15 సిరి న్యూస్:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి అనుసరణీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని రాళ్ల కత్వ తాండ, ఐలాపూర్ తాండ, వెలిమెల తాండ, కొల్లూరు తాండ లలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనపూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారులు పి.పి. రాథోడ్, నాగేశ్వర్ నాయక్, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సేవాలాల్ జయంతి వేడుకలు



**జిన్నారం, ఫిబ్రవరి 15 సిరి న్యూస్:** జిన్నారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రిన్సిపల్ వెంకటనారాయణ విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంజారాల అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషిని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటనారాయణ కొనియాడారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ బంజారా నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీదేవికి కాసుల హారం బహూకరణ



**ఝరాసంగం, ఫిబ్రవరి 15, సిరి న్యూస్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ పార్వతీ దేవికి రామచంద్రాపూర్ వాస్తవ్యులు కృష్ణ మూర్తి మూడు తులాల బంగారు కాసుల హారం బహూకరించారు. కృష్ణమూర్తి దంపతులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప శాలువ పూల మాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి ఎస్. బసయ్య స్వామి,అర్చకులు దిలీప్ జ్యోషి,వీర్ సంగయ్య స్వామి,సంగయ్య స్వామి, బద్రప్ప,నాగేష్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందజేత



**సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్ ):** డీఎస్సీ 2008 అభ్యర్థులకు శనివారం నాడు జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ నందు కౌన్సిలింగ్ నిర్వహించి 67 మంది అభ్యర్థులకు 2024 - 25 సంవత్సరమునకు గాను కాంట్రాక్టు బేసిస్ లో అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది.అభ్యర్థులు వారి అపాయింట్మెంట్ తో పాటు ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ (ఇష్యూర్ బై ద అథారిటీ నాట్ బిలీవ్ ది ర్యాంక్ ఆఫ్ సివిల్ సర్జన్ సివిల్ సర్జన్) ₹ 100/-రూపాయల అగ్రిమెంట్ బాండ్ (నిర్ణీత ఫార్మాట్,), వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు సంబంధిత మండల విద్యాధికారికి 17 -02-2025 నాడు రిపోర్టు చేయవలసిందిగా కోరారు.